NATIONAL SRVICE SCHEME

REPORTON"ENERGY CONSERVATION WEEK (14-12-19 to 20-12-19)CELEBRATIONS".

**NAME OF THE UNIVERSITY/COLLEGE : GOVERNMENT DEGREE COLLEGE, PORUMAMILLA.**

**NAME OF THE PRINCIPAL :Sri.R.ADINARAYANA REDDY**

Name &Date of the Event: **"ESSAY WRITING ON ENERGY CONSERVATION-17-12-19.& Cultural Programmes-18-12-19.**

**Theme :SAVE ENERGY-SAVE NATION.**
**Organized by :NSS UNIT,Dept.of PhysicsGDC PORUMAMILLA&APSPDCL PORUMAMILLA.**
**Program Officer. : Sri.N.B.SivaRami Reddy,**

**No. of Students participated : 94(NSS VOLUNTEERS&Students)**

&&&&&

**On the part of NSS Daily activities GDC PORUMAMILLA NSS Volunteers, APSPDCL porumamilla conducted combinedly an awareness program on Energy conservation and it's importance.In this program on first day ies.17-12-19, Essay writing competition conducted,on the next day a cultural program conducted by APSPDCL porumamilla with SURABI TEAM ,on the inaugural session our beloved Principal Sri.R.Adinarayanareddy garu presided over the function,Chief guest Sri.Venkataramireddy garu,E.E, APSPDCL, and another guest Sri.Surendranath,D.E, APSPDCL Mydukur Division were participated and given valuable suggestions regarding Conservation of electricity.Prizes Distributed by the APSPDCL officials to the Essay writing competition winners.After prize distribution "SURABI KALAJATA" team exhibited tremendous Cultural activities through this activities they were given awareness on Conservation of Energy.At the end of the program snacks were Distributed to the students.**








GOVT. DEGREE COLLEGE, PORUMAMILLA YSR (Dist.)
14-Dec-2019 to 20-Dec-2019


GOVT. DEGREE COLLEGE, PORUMAMILLA YSR (Dist.)
14-Dec-2019 to 20-Dec-2019







# విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలి




విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

పోరుమామిళ్ల, డిసెంబరు 18: విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని విద్యుత్తుశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వెంకటరామిరెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో విద్యుత్తు పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన, ప్రిన్సిపాల్ లెక్కల ఆదినారాయణ మాట్లాడుతూ విద్యుత్తు ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. విద్యుత్తును పొదుపు చేసుకోవడం ఎలా అనే అంశంపై విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యుత్తుశాఖ ఏడీఏ సురేంద్రనాథ్, లెక్చరర్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Thu, 19 December 2019
https://epaper.andhrajyothy.com/c/47033049

epaper.eenadu.net

# విద్యుత్తు పొదుపు పాటించాలి

**పోరుమామిళ్ల, న్యూస్‌టుడే:** విద్యుత్తు పొదుపును ప్రతి ఒక్కరూ పాటించాలని మైదుకూరు ఈఈ వెంకటరామిరెడ్డి విద్యార్థులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఆదినారాయణరెడ్డి అధ్యక్షతన బుధవారం విద్యుత్తు పొదుపు వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవసరాన్ని బట్టి విద్యుత్తును వినియోగించాలని చెప్పారు. అనంతరం విద్యుత్తు పొదుపుపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలైన రవీంద్ర, రాజేష్, ఉమాకు బహుమతులు ప్రదానం చేశారు. సురభి కళాజాత బృందం ఆధ్వర్యంలో ఇంద్రజాల ప్రదర్శన చేశారు. డీఈఈ సురేంద్రనాథ్, పోరుమామిళ్ల, కాశినాయన మండలాల ఏఈలు రంగారెడ్డి, కృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బహుమతిని అందజేస్తున్న విద్యుత్తు అధికారి

+

Date : 19/12/2019 EditionName : ANDHRA PRADESH ( KADAPA, BADVEL ) PageNo : Page 02

# విద్యుత్ పొదుపుపై అవగాహన

పోరుమామిళ్ల: విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యుత్ వినియోగం, ప్రమాదాలపై జరిగిన విద్యార్థుల అవగాహన సదస్సులో మాట్లాడారు. అవసరం మేరకే విద్యుత్ ఉపయోగించుకోవాలన్నారు. విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న పొరపాటుకే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్ ప్రమాదాలు–నివారణ అన్న అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం సురభీ బృందంచే విద్యుత్ పొదుపుపై కళాజాత ప్రదర్శన ఇచ్చారు. అదే అంశంపై ఇంద్రజాల ప్రదర్శన ఇచ్చారు.కార్యక్రమంలో డీఈఈ సురేంద్రనాథ్, పోరుమామిళ్ల, కాశినాయన ఏఈఈలు క్రిష్టయ్య, రంగారెడ్డి, ప్రిన్సిపాల్ ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

సాక్షి Thu, 19 December 2019
https://epaper.sakshi.com/c/47040593